పేదల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే ఆళ్ల నాని
- 66వ రోజు 42వ డివిజన్‌లో గడప గడపకు కార్యక్రమం



42వ డివిజన్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ప్రతి ఇంటిలోనూ సంక్షేమ వెలుగులు నింపాలనే ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 66వ రోజు గురువారం టూటౌన్ ప్రాంతంలోని 42వ డివిజన్ 17వ సచివాలయం పరిధిలో నాని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు డివిజన్ కార్పొరేటర్ అర్జి సత్యవతి, వైఎస్సార్‌సీపీ నాయకులు అర్జి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికీ నాని వెళ్లి సంక్షేమ పథకాలు అందే తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ పేదలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మేలు జరుగుతోందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను పక్కాగా అమలు చేసిన ఘనత దేశంలో ఏ నాయకుడికీ లేదని చెప్పారు. ప్రతి హామీని నెరవేర్చుతూ ప్రజలకు మరింత దగ్గరవుతోన్న సీఎం జగనన్నను చూసి ప్రతిపక్షాలకు కడుపుమంట వస్తోందని, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆకాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. పింఛన్ పంపుపై అవ్వాతాతలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, పిల్లంగోళ్ల శ్రీదేవి, భీమవరపు హేమసుందరి, పాలిమేర దాసు, సుంకర చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బండారు కిరణ్, పాలిమేర హరికృష్ణ, నిడికొండ నరేంద్ర, పిట్టా ధనుంజయ్, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

నారసింహావతారంలో జనార్దన స్వామి



నారసింహావతార అలంకరణలో జనార్దన స్వామి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక అగ్రహారం భూ, నీళా సమేత జనార్దన స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ, నిత్యార్చన, తిరుప్పావై సేవా కాలం నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాత్రి స్వామివారికి నారసింహావతార అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వంగల పవన్ కుమార్ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేశ్వరి

ఏలూరు (టూటౌన్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం కోసం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి కోరారు. స్థానిక పత్తేబాదలోని పట్టణ నిరాశ్రయుల వసతిగృహాన్ని ఆమె గురువారం పరిశీలించారు. వసతిగృహంలో అందజేస్తున్న సౌకర్యాలు, ఆహార పదార్థాలు, వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతిగృహంలో వృద్ధులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. వృద్ధులకు ఏమైనా ఆస్తులు ఉంటే వాటి సంరక్షణకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను అందిస్తుందన్నారు. ప్యానల్ లాయర్ జీవీ భాస్కర్, వసతిగృహం మేనేజర్ రాజు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

దెందులూరు: ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోస్టర్ క్యాలెండర్‌ను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో భీమడోలు సమితి యూనిట్ అధ్యక్షుడు, దెందులూరు మండల ఏఓ ఎం.భీమరాజు ఆవిష్కరించారు. యూనిట్ ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

28 మందిపై బైండోవర్ కేసులు నమోదు

దెందులూరు: హైకోర్టు ఆదేశాల మేరకు ఏగ్రామంలోనూ కోడిపందాలు, పేకాట జరగకుండా ముందస్తుగా 17 కేసుల్లో 28 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని దెందులూరు ఏఎస్సై రామారావు అన్నారు. గురువారం దెందులూరు తహసీల్దార్ మేజిస్ట్రేట్ కోర్టులో వీరిని హాజరుపరిచామని మేజిస్ట్రేట్ నాంచారయ్య పూచికత్తులు తీసుకుని విడుదల చేశారన్నారు.

చెరువు ఆక్రమణ తొలగింపు

దెందులూరు: దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో 32 ఎకరాల కొత్తకుంటలో ఆక్రమణలు తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి దెందులూరు తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, శ్రీరామవరం గ్రామ కార్యదర్శులు చౌదరి, సరళ, సిబ్బంది, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. 32 ఎకరాల్లో ఎవరైనా మళ్ళీ సాగుచేసినా, ఆక్రమణలకు ప్రయత్నించినా హైకోర్టు ధిక్కారణ, కేసు నమోదు, శిక్షలు ఉంటాయని తహసీల్దార్ తెలిపారు.

ఏలూరు అభివృద్ధికి పాటుపడదాం



ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు



ఎమ్మెల్యే నానికి జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన, అభివృద్ధి పనులకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన కార్పొరేటర్లు ఎమ్మెల్యే నానిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కిలాడి జ్యోతి, మహ్మద్ ఇలియాస్ పాషా, ఇనపనూరి కేదారేశ్వరి, ఇమ్మానుయేల్ జయకర్, అద్దంకి హరిబాబును నాని అభినందించారు. నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కిలాడి దుర్గారావు, ఇనపనూరి జగదీష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నానిని కలిసిన నాయకులు

ఏలూరు టౌన్: కొత్త తరం రాజకీయాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల నమ్మకాన్ని పెంచుకున్నారని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో గురువారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఎమ్మెల్యే నానిని ప్రత్యేకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించారు. వీరిలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఏలూరు జ్యూవలెరీ అండ్ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడేటి రామారావు, సంఘ నాయకులు, ఏలూరు దక్షిణపు వీధిలోని జాలాపహరేశ్వర స్వామి గుడి ఆలయ పాలకవర్గం చైర్మన్ సామర్ల కిరణ్, అర్చకులు, కార్పొరేటర్లు తుమరాడ స్రవంతి, యర్రంశెట్టి సుమన్, మహ్మద్ ఇలియాస్ పాషా, అద్దంకి హరిబాబు, విజయనిర్మల, శ్రీదేవి, ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్‌ప్రసాద్, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు పాలడుగు మురళీశ్యామ్, పార్టీ నాయకులు కోయ సత్తిబాబు, లక్కోజు గోపి, తోట శివ, జిజ్జువరపు రమేష్, నరేంద్ర, తోట సుధీర్ తదితరులు ఉన్నారు.

కోడిపందేలు, జూదాలకు పాల్పడితే చర్యలు



కిషోర్, ఆర్డీఓ

ఏలూరు(మెట్రో): కోడిపందేలు, జూదాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని ఆర్డీఓ కె.పెంచల కిషోర్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేలు, జూదం, గుండాట తదితర ఆటలపై నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ఏలూరు డివిజన్‌లో ఎవరైనా ఉత్తర్వులను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రజలందరూ అప్రమత్తమై సాంఘ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ఆయా ప్రదేశాల సమాచారం తహసీల్దార్ లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్ లేదా గ్రామ రెవెన్యూ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సంక్రాంతిని జూదక్రీడలకు దూరంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

శానిటరీ కాంప్లెక్స్ పరిశీలన

దెందులూరు: స్వచ్ఛభారత్ మిషన్ నిధులు రూ.3 లక్షలతో కేంద్రప్రభుత్వం ప్రతిగ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులకు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు నిర్మిస్తోందని ఆర్‌డబ్ల్యూఎస్ దెందులూరు అసిస్టెంట్ ఇంజినీర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. మండలంలోని దెందులూరు గ్రామ సచివాలయం వద్ద నిర్మించిన కాంప్లెక్స్‌ను గుత్తేదారు వరికూటి కోటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

భీమడోలు: ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ గురువారం భీమడోలు గ్రామంలో క్లాప్ మిత్రలు దుకాణాల వద్ద అవగాహన కల్పించారు. స్వచ్ఛ భీమడోలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరుతూ క్లాప్ మిత్రలు దుకాణాల వద్ద నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడొద్దని వాల్ పోస్టర్లను గోడలకు అతికించారు. క్లాత్, జూట్ క్యారీ బ్యాగులను మాత్రమే వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, కేసులను విధిస్తారని హెచ్చరించారు. గ్రామంలో చెత్త చెదారాలను రోడ్లపై ఇష్టానుసారంగా వేయరాదని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ టీఎఫ్ నాయకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి.కల్పలతా రెడ్డి కృషి చేస్తారని తమకు పూర్తి విశ్వాసం ఉందని ఆ సంఘ రాష్ట్ర నాయకుడు గెద్దం సుధీర్ పేర్కొన్నారు. కల్పలతా రెడ్డిని గురువారం ఆమె కార్యాలయంలో సంఘ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ వివరాలను సుధీర్ ఏలూరులో పత్రికలకు విడుదల చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయుల అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో కల్పలతా రెడ్డి తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. ఆమెను కలిసిన వారిలో సంఘ ఏలూరు జిల్లా అధ్యక్షుడు జీజేఏ స్టీవెన్, కోశాధికారి వడ్లమూడి రామ్మోహనరావు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీజే ప్రభువరం, మురాల సుధాకర్, గౌరవ అధ్యక్షుడు బొడ్డు రాధాకృష్ణ, వివిధ జిల్లాల నాయకులు చొక్కాకుల సూర్యనారాయణ, సీతన్న, బొజ్జ సురేష్ ఉన్నారు.

సికర్జీ పవిత్రతను కాపాడాలి



సికర్జీ పర్వత పవిత్రతను కాపాడాలని నినదిస్తున్న జైన మహిళలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జైనుల పుణ్యక్షేత్రమైన సమ్మేద్ సికర్జీ పర్వత పవిత్రతను కాపాడాలని జైన సంఘం నాయకురాలు, ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు నీతా విజయకుమార్ జైన్ కోరారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరానికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో సికర్జీ పర్వతాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం కేంద్రంగా మార్చే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ గురువారం నగరంలోని జైన్ సంఘం నాయకులు స్థానిక జైన ఆలయం నుంచి పాత బస్టాండు, వసంతమహల్, జ్యూట్‌మిల్, ఓవర్‌బ్రిడ్జి, ఫైర్‌స్టేషన్ సెంటర్‌ల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ జైన్ మాట్లాడుతూ హిందువులకు తిరుపతి, ముస్లింలకు మక్కా, సిక్కులకు అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్, క్రైస్తవులకు జెరూసలేం వలే జైనులకు పుణ్యక్షేత్రంగా సికర్జీ పర్వతం భాసిల్లుతోందని వివరించారు. జైన సంఘం నాయకుడు మూల్‌చంద్ జైన్ మాట్లాడుతూ జైన మత 24 మంది తీర్థంకరుల్లో 20 మంది సికర్జీ పర్వతంపైనే మోక్షం పొందారని, నిత్యం ఆ పర్వతంపైకి జైనులు కాళ్లకు చెప్పుల్లేకుండా కాలి నడకన పర్వత శిఖరానికి చేరుకుని తమ దేవుడిని దర్శించుకుని ఆధ్యాత్మికంగా సంతృప్తి చెందుతారని చెప్పారు. పర్వతాన్ని టూరిజం కేంద్రంగా మార్చితే పర్వతం పవిత్రత, జైనుల మనోభావాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జైన సంఘం ప్రతినిధులు మహేష్ జైన్, విపిన్ జైన్, జవహర్‌లాల్ జైన్, ఉత్తమ్ చంద్ జైన్, కీర్తి జైన్, పెద్ద ఎత్తున జైన మహిళలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	46	చిక్కుడు కాయలు	54
వంకాయలు (కాంతులు)	54	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	10-12
బెండకాయలు	44	కంద	30
పచ్చిమిర్చి	30-24	బీట్‌రూట్	38
కాకర కాయలు	34-38	కీరా దోస	56
బీరకాయలు	32	ఫ్రెంచ్‌బీన్స్	66
బీరకాయలు (పందిరి)	44	అల్లం	60
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	36	పాలకూర	08
దొండకాయలు	44	చుక్కకూర	08
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	06
గోరుచిక్కుడు	48	పుదీనా	05
దోసకాయలు	32	బఠాణి	--
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	24-30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	32
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	27
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	30
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	32
ఏలూరు -తిరుపతి	16.00	4830	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	27

వైభవంగా శ్రీవారికి లక్ష తులసి పూజ





ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న స్వరూపానందగిరి స్వామి

సత్యహరిశ్చంద్ర నాటకంలోని సన్నివేశం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విశేష పూజలు చేశారు. విష్ణు సహస్రనామ పారాయణ చేసి స్వామి వారి నిత్య హోమాలు, నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం 5 గంటలకు నగరానికి చెందిన గుడిపాటి లలిత సద్గురు త్యాగరాజ స్వామి సాహిత్యం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. శ్రీనివాస మంగాపురం వశిష్ఠాశమ లలితా పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి శంకరాచార్య విరచిత సాధన పంచకం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాత్రి 7.30 గంటలకు మాచిరాజు రాధాకృష్ణ, సీహెచ్ నాయుడు, నాగలక్ష్మి బృందం ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం వారణాసి సీను ఆకట్టుకుంది. ఆలయ అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆంద్ర రవిశంకర్ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

పెదవేగి : విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.81.50 లక్షల ప్రభుత్వానిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ఎంపీపీ తాతా రమ్యలతో కలిసి గురువారం ఉదయం ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్ బంగారుమయం చేసేందుకే కార్పొరేట్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన ప్రవేశపెట్టినట్లు చెప్పారు. సొసైటీ చైర్ పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఎంఈఓ సీహెచ్ బుధవ్యాస్, ఆర్ గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పేదలకు పింఛన్లు



రాయన్నపాలెంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీటీసీలు

పెదవేగి : అర్హత గల పేదలందరికీ వైఎస్సార్ పెన్షన్ కానుక కింద సామాజిక పింఛన్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగిలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పథకాలు అందించే పరిస్థితి ఉండేదన్నారు. నేడు దళారీల ప్రమేయం లేకుండా వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటిలోనూ అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. జగనన్న ప్రతి రూపాయిని పేదల కోసం ఖర్చుచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పథంలో శరవేగంతో దూసుకువెళ్తున్న ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అనేక కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని అబ్బయ్యచౌదరి అసహనం వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చిన్న ఫ్లెక్సీ గొడవలో ప్రభుత్వ అధికారిపై దాడి చేయడం, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అకారణంగా పోలీసులతో గొడవ పెట్టుకుని తన చొక్కా అతనే చింపుకుని టీడీపీ విజయవాడ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇకనైనా హుందాతన రాజకీయాలు చేస్తే మంచిదని హితవు పలికారు. పెదవేగి మండల పరిధిలో నూతనంగా మంజూరైన 398 మంది అర్హులకు పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో అర్హులైన 102 మందికి మంజూరైన కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. వైఎస్సార్ బీమా పథకంలో ఆరుగురికి చెక్కులు పంపిణీ, ఒక సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్‌పర్సన్‌లు, అధికారులు, వలంటీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో జీడిమామిడిలో అధిక దిగుబడి

ద్వారకాతిరుమల : జీడిమామిడి తోటల పునరుద్ధరణ, పూత, పిందె దశలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల ఉద్యాన శాఖాధికారి ఎ.దేవదానం రైతులకు సూచించారు. జి.కొత్తపల్లి గ్రామంలో జీడిమామిడి తోటలను గురువారం ఆయన పరిశీలించారు. సాగులో ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలన్నారు. బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చినా ఫలదీకరణ సరిగ్గా జరగకపోవడం వల్ల పిందెకట్టు సరిగ్గా ఉండదన్నారు. బోరాన్ లోపాన్ని సవరించి, పూమొగ్గలు బయటకు రాక ముందు బోరాక్స్ పౌడర్ 2 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల పిందెకట్టు పెరుగుతుందన్నారు. అనంతరం పామాయిల్, తీగజాతి పందిర్లు, అంటు జీడిమొక్కలు, కొబ్బరి, బొప్పాయి, టీసీ బనాన వంటి ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందించే రాయితీలను రైతులకు వివరించారు. రైతులు ఏసురత్నం, వీర్రాజు, లక్ష్మణరావు, మణయ్య పాల్గొన్నారు.

SRI SIDDHARTHA PHARMACY COLLEGE
Nuzvid-521201, Eluru District, A.P. Ph: 96528 05549, 91779 92368

B.Pharmacy Category-B Seats are Available

Applications are invited for the below mentioned Category- B Seats from eigible candidates for admission into I/IV B.Pharmacy Course for the Academic Year 2022-23.

Course	CET Codes
B.Pharmacy	SPCN (EAPCET)

Applications can be downloaded from the college Website, www.spcn.in or can be obtained in person from the College office, Eligibility and Admission Criteria will be as per the guidelines of Convener, AP EAPCET-2022

Date: 05-01-2023
M. Mohan Rao,
Secretary & Correspondent

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ఏలూరు
99122 20559
95055 08399
99517 89972
Office mail : tpgadvt@gmail.com